నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023
KHAMMAM
పేజీలు : 12 PAGES

## నా హయాంలోనే ఖమ్మం నగరాభివృద్ధి



- నా గెలుపును ఆపడం ఎవరివల్లా కాదు
- ప్రజలకు ఏం చేశారో చెప్పని నేతలను ప్రజలు నమ్మరు
- ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు బీఆర్ఎస్‌వే..
- 'సీతారామ' పనులు పూర్తి చేయిస్తాం..
- రెండు జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం..
- 'నమస్తే' ఇంటర్వ్యూలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW

2

## కాంగ్రెస్ పాలకులతో కర్షకులకు ప్రమాదం

అందుకే రైతులంతా బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటే నడుస్తున్నారు
దాన్ని ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
బోనకల్లు మండల పర్యటనలో బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు



వర్షంలో ప్రచారం నిర్వహిస్తున్న మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు

12




మధ్య పేజీల్లో..

- 10హెచ్‌పీ మోటర్లతో పేద రైతులపై మోయలేని భారం
- పాత పటేల్, పట్వారీ వ్యవస్థను తెస్తామంటూ ప్రగల్భాలు
- సాఫీగా నడిచే ధరణి పోర్టల్ లేకుండా చేయాలని కుట్రలు
- రైతాంగమంతా 24 గంటల కరెంటిచ్చే బీఆర్ఎస్‌కే మద్దతు
- కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదంటున్న అన్నదాతలు
- రైతు వ్యతిరేక కాంగ్రెస్ మాకొద్దంటూ నినదిస్తున్న రైతులు

# కరెంటు మాటెత్తితే.. కాట్లె కలుపుడే..

## పొలాలను ఎడారులు చేయాలని కాంగ్రెస్ కుట్రలు

ఆనాటి కాంగ్రెస్ పాలనలో పంటలు పండించుకోవాలంటే నరకయాతన పడేది. రైతులకు సాగు భూములున్నా సమృద్ధిగా నీళ్లు లేక.. వేళకు కరెంటు రాక.. అడపా దడపా వచ్చిన కరెంటుతో పంటలు పండక అవస్థలు పడ్డారు. లాంతర్లు, టార్చిలైట్లు పెట్టుకొని రాత్రుళ్లు పంట భూముల వద్దే జాగారాలు చేశారు. కాంగ్రెసోళ్లు ఇచ్చిన కరెంటుతో మడి తడవక ముందే కరెంటుపోయేది. ఒక్క మడి పారాలంటే రోజులు పట్టేది. ఏటేటా ఇదే తంతు.. అవే అవస్థలు. స్వరాష్ట్రంలో రైతుబిడ్డ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక సమస్యలన్నింటికీ పరిష్కారం చూపారు. పంటలకు నీరే ఆధారమని చెరువులను మిషన్ కాకతీయ పథకం కింద మరమ్మతు చేయించారు. 24 గంటల ఉచిత విద్యుత్ నిరంతరాయంగా ఇచ్చి రెండు పంటలు పండించుకునేలా చేశారు. భూ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తెచ్చి రైతుల భూములు పైసా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చేశారు. మధ్యదళారుల ప్రమేయం లేకుండా పట్టాదారు పాస్‌బుక్‌లు వచ్చేలా చేశారు. దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెసోళ్లు.. రైతులు పంటలు పండించుకునేందుకు 3 గంటల విద్యుత్ సరిపోతుందని, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని నీరు పారించుకోవచ్చని తలాతోకా లేని మాటలు చెబుతున్నారు. ధరణి పోర్టల్‌ను తొలగించి పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని ప్రగల్భాలు పలకడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అన్నివేళల్లో రైతుల పక్షాన నిలబడే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు అని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారు.

- ఖమ్మం, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

12వ పేజీలో

## మభ్యపెట్టేందుకే ఆరు గ్యారెంటీ స్కీములు

- వాటిని నమ్మితే ప్రజలు, రైతులకే ఎక్కువ ప్రమాదం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సత్తుపల్లి సమగ్రాభివృద్ధి
- వేంసూరు ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటవీరయ్య
- గ్రామాల్లో సండ్ర, పార్థసారథిరెడ్డిలకు ఘన స్వాగతం



కల్లూరుగూడెంలో మాట్లాడుతున్న సండ్ర, పక్కన ఎంపీ బండి పార్థసారథిరెడ్డి